ప్రజాశక్తి

మంగళవారం 18 జులై 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



లెప్రసీ సర్టిఫికెట్ ఇప్పించాలని వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన బాధితుడు రామారావు

జగనన్నా..! కనికరం సూన్నా..!!

❁వైకల్యంతోనే కార్యాలయాలకు ప్రదక్షిణలు ❁పట్టించుకోని ఎడి, ఎంఎల్‌ఎ
❁రెండు నెలలుగా పంపిణీకి నోచని త్రీ వీలర్ మోటార్ సైకిళ్లు ❁8 నెలలుగా అందని సర్టిఫికెట్



త్రీ వీలర్ ఇప్పించాలని కలెక్టరేట్ స్పందనలో వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన వికలాంగుడు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ప్రభుత్వం చేపట్టిన 'గడపగడపకు మన ప్రభుత్వం', 'జగనన్నకు చెబుదాం', 'జగనన్న సురక్ష' కార్యక్రమాల్లో విన్నవించిన పలు సమస్యలు సకాలంలో పరిష్కారానికి నోచుకోవడం లేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక అర్హులైన లబ్ధిదారులు అవస్థలు పడాల్సి వస్తోంది.

మచిలీపట్నం నియోజకవర్గంలో వికలాంగులకు మంజూరైన త్రీ వీలర్ మోటారు సైకిళ్లను రెండు నెలలుగా పంపిణీ చేయకపోవడమే దీనికి నిదర్శనంగా ఉంది. ఒక్కో నియోజకవర్గానికి 10 చొప్పున జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని వికలాంగులకు 70 త్రీ వీలర్ మోలారు సైకిళ్లు మంజూరయ్యాయి. అత్యధిక నియోజకవర్గాల్లో లబ్ధిదారులకు ఈ వాహనాలను ఇప్పటికే పంపిణీచేశారు. కానీ మచిలీపట్నం నియోజకర్గంలో 10 మంది లబ్ధిదారులకు మాత్రం పంపిణీ చేయలేదు. రెండు నెలల క్రితమే ఈ వాహనాలను రిజిస్ట్రేషన్ చేసినా పంపిణీ ప్రక్రియ మాత్రం ముందుకు సాగడం లేదు. వైకల్యం బాధిస్తున్నా విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఎడి) కార్యాలయం చుట్టూ వికలాంగులకు ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఇప్పటికే అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకుండా పోయింది. స్థానిక ఎంఎల్‌ఎ పేర్ని వెంకట్రామయ్య (నాని) తేదీని నిర్ధారించిన తర్వాత మాత్రమే ఆయన చేతుల మీదుగా పంపిణీ జరుగుతుందని అధికారులు చెబుతూ వస్తున్నారు. దీంతో లబ్ధిదారులు ఎంఎల్‌ఎ నానిని కలిసేందుకు పలుమార్లు ఆయన కార్యాలయానికి వెళ్లినా నేరుగా ఎంఎల్‌ఎ అందుబాటులోకి రాలేదు. ఎంఎల్‌ఎ వ్యక్తిగత సహాయకులు (పిఎ)కు సమస్యను వివరించి వస్తున్నారు. కానీ పరిష్కారం మాత్రం కావడంలేదు. అంతేగాక నెలల తరబడి గోడౌన్లో వాహనాలు ఉండిపోవడంతో అవి దెబ్బతినే ప్రమాదం కూడా ఉందని పేర్కొంటూ...వెంటనే ఆ వాహనాలను తమకు పంపిణీ చేయాలని కోరుతూ సోమవారం మచిలీపట్నంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 'స్పందన' కార్యక్రమంలో లబ్ధిదారులు వినతిపత్రం సమర్పించారు.

జిల్లాలో మరికొన్ని సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోవడంలేదు. మండల కేంద్రమైన మొవ్వ జెజె నగర్ ప్రాంతానికి చెందిన శీలం రామారావు సుదీర్ఘకాలంగా కుష్టు (లెప్రసీ) వ్యాధితో బాధపడుతున్నాడు. ఈవ్యాధి కారణంగా కాళ్లకు పుండ్లు పడ్డాయి. దీని తీవ్రతకు రెండు కాళ్ల వేళ్ళు, మడాలు వంకరలు తిరిగిపోయాయి. ఈ పరిస్థితుల్లోనే భార్య, పిల్లలు ఆయనను వదిలి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో ఆయన తన సొంత పనులు చేసుకోవడమే కూడా కష్టంగా మారింది. దీంతో కుష్టు వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందించే పింఛనుకు రామారావు (మిగతా 6లో)

కిడ్నీ వ్యాధికి మరొకరు బలి



ప్రజాశక్తి - ఎ.కొండూరు : మండలంలోని చీమలపాడు శివారు పెద్దతండా గ్రామానికి చెందిన జరబల బద్రు (72) సోమవారం కిడ్నీ వ్యాధితో మరణించాడు. ఆయనకు భార్య, 10 మంది సంతానం ఉన్నారు. బద్రు 2019 నుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరచూ వెళ్లి చికిత్స పొందుతున్నాడు. వ్యాధి తీవ్రం కావడంతో సోమవారం ఇంటి వద్ద మరణించాడు. బద్రు మతదేహాన్ని సిపిఎం నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి, ఎస్.మోహన్‌రావు సందర్శించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో వందలాది మంది కిడ్నీ వ్యాధి బారినబడి పిట్టల్లా రాలిపోయారని, అయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదన్నారు. బద్రు కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు, పానెం ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డాక్టర్ సమరం

రాష్ట్రపతి చేతుల మీదుగా డాక్టర్ సమరంకు స్వర్ణపతకం ప్రదానం

వార్త మెయిన్‌లో

రోడ్లు, వంతెనలకు రూ.73.25 కోట్లు మంజూరు : ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి - కష్ణాప్రతినిధి

మచిలీపట్టణం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ.73.25 కోట్లు మంజూరయ్యాయని బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి తెలిపారు. రోడ్ల నిర్మాణానికి రూ.31.15, వంతెనల నిర్మాణానికి రూ.42.10 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ మేరకు మచిలీపట్నంలోని ఆయన కార్యాలయం సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించి నిధులు మంజూరు చేసినట్లు ఆ ప్రకటనలో ఎంపి పేర్కొన్నారు. నిధులు ఆలస్యం చేయకుండా తక్షణమే పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం నుండి విడుదలైన నిధుల వివరాలు నియోజకవర్గాల వారీగా ఇలా ఉన్నాయి.

<u>రోడ్ల నిర్మాణాలు :</u> అవనిగడ్డ నియోజకవర్గంలో అవనిగడ్డ – మోదుమూడి నుండి లింగారెడ్డిపాలెం వయా సర్దాకోడు హరిజనవాడ, మాచవరం రోడ్డుకు రూ. 4.85 కోట్లు. కోడూరు – మండపాకల నుండి ఇరాలి వరకు రోడ్డుకు రూ.4 కోట్లు. నాగాయలంక – గణపేశ్వరం నుండి పెదపాలెం వయా పరచివర వరకు రూ.3.10 కోట్లు. పెడన నియోజకవర్గంలో కత్తివెన్ను – బిఎల్ రోడ్ నుండి దండుదారి వయా చెంగల పడతడిక గరిసిపూడి వరకు రోడ్డుకు రూ.4.00 కోట్లు. గన్నవరం నియోజకవర్గంలో బాపులపాడు – మోదుమూడి నుండి లింగారెడ్డిపాలెం వరామన్నగూడెం వయా రాపేట రమేశేషాపురం వరకు రోడ్డు రూ.5.5 కోట్లు. పామర్రు నియోజకవర్గంలో పామర్రు – ఎంవి రోడ్డు నుండి ఉరుటూరు వయా సత్యనారాయణపురం వరకు రోడ్డుకు రూ.4.70 కోట్లు. పెనమలూరు నియోజకవర్గంలో ఉయ్యూరు – ఎంవి రోడ్ నుండి పునాదిపాడు పెదపారుపూడి ఆర్‌అండ్‌బి రోడ్ వయా కడవకొల్లు, నాగన్నగూడెం వరకు రూ.5 కోట్లు మంజూరయ్యాయి.

<u>వంతెనల నిర్మాణాలు :</u> మచిలీపట్టణం నియోజకవర్గంలో బందరు మండలంలో జొన్నలవారిమూడి లజ్జబండ కాల్వపై వంతెనకు రూ.21 కోట్లు. (మిగతా 6లో)

ఆ రోడ్లపై ప్రయాణం... ప్రమాదం

- అధ్వానంగా ఆర్‌అండ్‌బి రోడ్లు
- కనీస నిర్వహణకు నిధుల కేటాయింపు నిల్
- అవస్థలు పడుతున్న వాహనదారులు



మండల కేంద్రమైన చల్లపల్లి పార్కు సమీపంలో గోతిలో పడడంతో కారు టైరు ఊడిపోయిన దృశ్యం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

రహదారులు, భవనాలశాఖ (ఆర్‌అండ్‌బి) రహదారులు ప్రయాణీకులకు దడ పుట్టిస్తున్నాయి. ఈ ఏడాది ప్రభుత్వం నుంచి నిధులు విడుదలకాకపోవడంతో కనీస నిర్వహణ పనులు చేయకపోవడంతో అధ్వానంగా మారాయి. రహదారులపై ప్రయాణం నరకంగా మారింది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారుల నిర్వహణకు ప్రతి ఏటా విడుదల చేయాల్సిన నిధులను ఈ ఏడాది విడుదల చేయలేదు. రూ.133.70 కోట్ల విలువతో ఫుల్ డెప్త రిక్లమేషన్ (ఎఫ్‌డిఆర్) నూతన విధానంలో రోడ్ల నిర్మాణానికి చేసిన ప్రతిపాదనలు కూడా కాగితాలకే పరిమితయ్యాయి. ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు విడుదల చేయకపోవడతో ఎన్‌డిబి బ్యాంకు నిధులతో రెండేళ్లనాడు మొదలైన పనులు మధ్యలోనే ఎక్కడివక్కడ నిలచిపోయాయి. దీంతో కృష్ణాజిల్లాలో ఈ శాఖ పరిధిలోని రహదారులు అధ్వానంగా మారాయి.

కృష్ణాజిల్లాలో సుదీర్ఘంగా 1,472.136 కిలో మీటర్ల మేర విస్తరించి ఉన్న ఆర్‌అండ్‌బి రహదారులపైనే వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులతోపాటు ప్రయాణీకుల రవాణా ఎక్కువగా జరుగుతుంది. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఈ రహదారుల నిర్వహణకు ప్రభుత్వం ప్రతిఏటా నిధులు కేటాయిస్తుంది. ఈ నిధులతోనే రహదారులపై పడిన గోతులను వేసవిలో పూడ్చుతారు. ప్రతి ఏటా రోడ్డు నిర్వహణకు సంబంధించి కిలో మీటరుకు రూ.40 వేల చొప్పున రూ. 5.40 కోట్లను నిర్వహణ వ్యయంగా (ప్యాచ్ వర్కులు చేయగా మిగిలిన ప్రాంతాల్లో మరమ్మతులకు) ప్రభుత్వం కేటాయించేది. 2022–23 ఆర్థిక సంవత్సరంలో కిలోమీటరకు కేవలం ర.20 వేల చొప్పున కేవలం రూ.2.20 కోట్లు మాత్రమే ప్రభుత్వం కేటాయించింది. దీంతో గత ఏడాది మరమ్మతులు అరకొరగానే జరిగాయి. అంతేగాక ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఒక్క రూపాయి విడుదల చేయలేదు. దీనికితోడు న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఎన్‌డిబి) నిధులతో రెండేళ్ల క్రితం ప్రారంభించిన రహదారుల విస్తరణ అసంపూర్తిగానే నిలిచిపోయాయి. ఈక్రమంలో నిధులు లేక నిర్వహణ (మిగతా 6లో)

పెట్ల లక్ష్మీనరసమ్మ శతజయంతి ఉత్సవాలు



ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : పెట్ల లక్ష్మీనరసమ్మ శత జయంతి ఉత్సవాలను కొండపల్లిలోని క్రాంతి హైస్కూల్లో పెట్ల పార్వతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండపల్లి మాజీ సర్పంచ్ వెనుగళ్ళ అమ్మాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గౌరవ అతిథులుగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు విజయవాడ విఎంసి మాజీ కార్పొరేటర్ కొప్పార్పు శ్రీదేవి కొండపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ వెనిగళ్ళ అమ్మాజీ పశుసంవర్ధక శాఖ రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ.నాగేశ్వరమ్మ జడ్పీహెచ్ఎస్ స్కూల్ (బాలికలు) కొండపల్లి ఉపాధ్యాయుని జల్లిపల్లి రమాదేవిలను ట్రస్టు తరపున సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాలడుగు జోస్న మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి స్వాతంత్రం వచ్చిన తొలి రోజుల్లో విద్యా రంగంలో ఎలాంటి సౌకర్యాలు లేని పరిస్థితుల్లో ప్రాథమిక విద్య కోసం గ్రామాంతరాలకు కాలినడకన వెళ్లి విద్యను అభ్యసించడం ఉన్న త విద్య కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్లి తమ కుమారులను విద్య భ్యసింపజేయుటకు లక్ష్మీనరసమ్మ కషి అభినందనీయమన్నారు. అనంతరం డాక్టర్ మామిడి సీతారామరాజు, కే శ్రీదేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతాడ బ్రహ్మానందం మెట్ల లక్ష్మీనరసమ్మ బంధువులు మహిళా సంఘ సభ్యులు ప్రజా సంఘ సభ్యులు పెట్ల పార్వతి మెమోరియల్ ట్రస్ట్‌నిర్వాహకులు పెట్ల కామేశ్వరరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అన్న క్యాంటీన్లు



ప్రజాశక్తి - మైలవరం: అన్నా క్యాంటీన్ ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నామని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. స్థానిక పాత ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు



ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలో శ్రీరాం రాజ గోపాల్ అధ్వర్యంలో నిర్వి రామంగా 378 రోజులుగా కొనసా గుతున్న జగ్గయ్య పేట అన్నా క్యాంటీన్. జగ్గయ్య పేట నియోజక వర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు సోమవారం అన్న క్యాంటీన్లో 705 మంది కడుపునిండా భోజనం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకష్ణ, మైల చిన్న రెడ్డి ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొర్రకూటి సైదులు, ఎస్ఎల్టి స్టాప్ షేక్ నాగుల్ మీరా, మహంకాళి సుధాకర్, నరీ, సైదా తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు ధ్వంసం



ప్రజాశక్తి - జగ్గయ్యపేట: అక్రమ మద్యంను తెలం గాణ నుండి ఆంధ్రకు తీసుకువచ్చే వారిపై కేసులు నమోదు చేయగా సోమ వారం అధికారుల అనుమతితో అక్రమ మద్యం ఎన్ఫోర్స్మెంట్ సిఐ, ఎస్ఐ, సిబ్బంది సమక్షంలో బాటిళ్లను రోలర్‌తో ధ్వంసం చేశారు. ఆక్రమ మద్యంను రవాణా చేసే వారిని ఉపేక్షించేదే లేదని, ఎంతటి వారైనా తగిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఈ.బి సిఐ శ్రీనివాసరావు తెలిపారు.

మిగిలిన గృహాలకూ జియో ట్యాగింగ్ ఇవ్వాలి

ప్రజాశక్తి వత్సవాయి : మండలంలోని మక్కపేట గ్రామంలో జగనన్న గృహాలను మంజూరు చేశారు. 250 గహాలు మంజూరు చేయగా అందులో 23 గహాలకు మాత్రమే జియో ట్యాగ్ చేశారు. మిగతా 227 మంది లబ్ధిదారులు ఎప్పుడు జియో ట్యాగ్ చేస్తారని ఎదురుచూస్తున్నారు.గృహ నిర్మాణాలు మాత్రం అందరితో పాటు పట్టుకున్నారు. వీరంతా సొంత ఖర్చులతో మూడు లక్షల నుంచి ఐదు లక్షల వరకు ఖర్చుపెట్టి గృహాలు కట్టుకుంటున్నారు. ప్రభుత్వం నుండి కొంతమందికి జియో ట్యాగ్ లబ్ధిదారులకు బిల్లు ఇవ్వలేదు.

మూలన పడ్డ వస్తువులు -ముసురుతున్న దోమలు







ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మునిసిపాలిటీలో ఆవరణ చుట్టూ పలు వ్యర్థ వస్తువులు పేరుకుపోయి ఉన్నాయి. నందిగామ మున్సిపాలిటీలో సంవత్సరాల తరబడి నుండి తీసేసిన ఆటో రిక్షాలు, ట్రాక్టర్లు, ట్యాంకర్, డస్ట్ బిన్లు, రియల్ ఎస్టేట్ ఫ్లాట్లలో ధ్వంసం చేసిన పోల్స్, పగిలిపోయిన ప్లాస్టిక్ డస్ట్ బిన్నులు, వాటర్ ట్యాంకర్లు నిత్యము దర్శనము ఇస్తున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంత మంది మారినా ఈ నిరుపయోగంగా వున్న వస్తువులు స్థానభ్రంశం చెందటం లేదు. ఈ నిరూపయ్యోగంగా వస్తువులు మార్చటంలో అధికారులు, ప్రజాప్రతినిధులు వైఖరి మారటం లేదు. ఇలాంటి వ్యర్థాలు ఉండటం వల్ల వర్షాకాలంలో నీరు నిలిచి దోమలు పెరిగిపోతున్నాయి. ఆఫీసుకు వెళ్ళగానే ఆఫీసులో ఉన్న ఉద్యోగస్తుల్ని, తెల్లవారుజామున, మధ్యాహ్నం పనికి వచ్చే కార్మికులను, ఆఫీసుకు వచ్చే ప్రజలను పట్టపగలే దోమలు పీల్చి పిప్పి చేస్తున్నాయి. నగరం గురించి పారిశుద్ధ్యం చెత్త తడి- చెత్త ,పొడి- చెత్త విధానం గురించి ఉపజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు మునిసిపల్ ఆఫీస్ చుట్టూ ఎన్ని వ్యర్థాలు పెట్టుకుంటే వారు చెప్పేవి సొల్లు కబుర్లు కిందే వస్తుందని ప్రజలు వ్యాఖ్యానిన్తున్నారు. కమిషనర్ వెంటనే ఈ వ్యర్థాలు తొలగించడం చేసి ఆ ఉపదేశంలో మొక్కలు పెంచి సుందరీకణ చేస్తే బాగుం టుందని ప్రజలు కోరు తున్నారు.

నాగరత్నమ్మకు కన్నీటి వీడ్కోలు



వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్నమ్మ అంతిమయాత్రలో ఎంఎల్ఏ, ఎంఎల్‌సిలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలోని పురవీధుల్లో వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్నమ్మ అంతిమయాత్ర వైసీపీ నాయకులు కన్నీటి వీడ్కోలు నడమ సోమవారం జరిగింది. అంతిమయాత్రలో నంది గామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు, ఎంఎల్‌సి మొండి తోక అరుణ్ కుమార్ శవపేటిక మోశారు. పెద్ద ఎత్తున వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొ న్నారు. పదేళ్లపాటు నాగరత్నమ్మ రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్న జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ భావోద్వేగంతో పార్టీ శ్రేణులు వీడ్కోలు పలికారు. స్మశాన వాటికలో ప్రత్యేక ప్రార్థనల అనంత రం కుటుంబ సభ్యులు ఖననం చేశారు.

విద్యుత్ బిల్లుల కేంద్రం ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలో విద్యుత్ బిల్లులు కట్టించుకునే కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సోమవారం విజయవాడ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో కలెక్టర్‌కు సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. తిరువూరు పట్టణంలో 40 సంవత్సరాలుగా విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రం నిర్వహిస్తున్నారు. ఇటీవల లక్ష్మీపురంలో కొత్తగా ఏడీఈ కార్యాలయం ఏర్పా టు చేసిన సందర్భంగా విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రాన్ని, ఫిర్యాదుల కేంద్రం కూడా పట్టణ ప్రజలకు సుమారు 4 కిలోమీటర్ల దూరంగా లక్ష్మీపురం తరలించారు. దీనితో తిరువూరు పట్టణంలోని విద్యుత్ వినియోగదారులతో పాటు మండలంలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు కలిగిన రైతు బిల్లులను చెల్లింపుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తిరువూరు పట్టణంలో 16 వేల 610 సర్వీసులు, మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మూడు వేలకు పైగా ఉన్నాయి. వారందరూ లక్ష్మీపురానికి వచ్చి బిల్లులు చెల్లించడం వల్ల దూరాభారంతో అదనంగా కనీసం ఒక్కొక్క రికి రూ.50 నుండి రూ.100 రూపాయలు పైగా రవాణా ఖర్చులు ఆవుతున్నాయి. వినియోగదారుల ఇబ్బందులను పరిశీలించి వెంటనే తిరువూరు పట్టణంలో విద్యుత్తు వినియోగదారులకు అందుబాటులో ఉండేలా బిల్లుల చెల్లింపుల, ఫిర్యా దుల కేంద్రాన్ని పునర్దించాలని సిపిఎం నాయకులు కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసాద్, నాయకులు బలగాని వెంకటేశ్వరరావు, ఆకుల రవి, చెరుకు సత్యనారాయణ, పంతంగి శ్రీనివాసరావు, ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కొటా కళ్యాణ్, విస్సంపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు



తిరువూరులో...



నందిగామలో...



జగ్గయ్యపేటలో..

ప్రజాశక్తి తిరువూరు : అవనిగడ్డలో న్యాయ వాదిపై దుండగులు చేసిన దాడి సంఘ టనను నిరసిస్తూ కష్ణా జిల్లా బార్ అసోసి యేషన్ పిలుపుమేరకు సోమ వారం న్యాయ వాదులు కోర్టు విధులను బహిష్కరించారు. తిరువూరు బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసనలో దోషులను కఠినంగా శిక్షించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్ధనరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అంకిరెడ్డి అంజనరెడ్డి, చింతల వెంకటరెడ్డి, మొగపర్తి సత్యం, వాకధాని లక్ష్మీనారాయణ, చింతాబత్తిన రాజేంద్రబాబు, ఎస్‌కె.గౌస్, నాగరాజు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: అవనిగడ్డ న్యాయవాది గోరిపర్తి శ్రీనివాస రావుపై జరిగిన దాడిని ఖండి స్తూ, న్యాయవాదులకు ప్రొటెక్షన్ యాక్ట్ ఏర్పాటు చేయాలనీ కోరుతూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ కాంతారావు, జెనరల్ సెక్రటరీ మెట్టెల ఆంజనేయులు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిస్కరించి, నిరసన తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంకీ మద్దతుగా అల్ ఇండియా లాయర్స్ నాయకులు కుందిన శ్రీనివాస్, దాసరి నాగేశ్వరావు, కరిసే రత్నబాబు, ఇండియన్ లాయర్స్ యూనియన్ నాయకులు జూనేబోయిన శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీ గంట కష్ణం రాజు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పూల నాగరాజు, దామల సంతోష్, పసుపులేటి శ్రీనివాసరావు, శ్యామల నరసింహ రెడ్డి, జగజీవన్ రావు, ప్రసాద్, బిక్షమయ్య, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. అవనిగడ్డలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బోరుపర్తి శ్రీనివాసరావుపై రౌడీషీటర్ల దాడికి నిరసనగా నందిగామ న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బొబ్బెళ్లపాటి భాస్కరరావు, కార్యదర్శి పి ప్రకాష్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ ఆజాద్, పవన్ కుమార్ దివ్య, సీనియర్ న్యాయవాదులు సాంబశివరావు యాదవ్, టీ ప్రభాకర్ రావు, బాబు విద్యాసాగర్, వల్లేపు రవి, వేల్పుల కిషోర్ తదితరుల న్యాయవాదులు పాల్గొన్నారు.



ఆర్.నారాయణమూర్తి సందడి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని పలు కళాశాలలో సోమవారం సినీ హీరో, దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి సందడి చేశారు. సెప్టెంబర్ రెండో తేదీన రిలీజ్ కానున్న యూనివర్సిటీ అనే చిత్రాన్ని ప్రతి విద్యార్థి తప్పక చూడాలని కళాశాలలను సందర్శించి విద్యార్థులకు తెలియజేసేందుకు జగ్గయ్యపేట వచ్చినట్లు ఆయన తెలియజేశారు. ప్రస్తుతం విద్యావ్యవస్థలో జరుగుతున్న దోపిడీ విధానాలు, పేపర్ లీకేజీలు వంటి ప్రధాన అంశాలపై చిత్రాన్ని తెరకెక్కించినట్లు తెలిపారు. సొంత వాహనం కూడా లేకుండా బస్సు ప్రయాణంలో జగ్గయ్యపేటకు వచ్చి కళాశాలలు తిరగడంతో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు ఆశ్చర్యచితులయ్యారు.



టిడ్కో గృహాల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఓడను ఎక్కినప్పుడు ఓడ మల్లయ్య ఏరు దాటిన తర్వాత బోడి మల్లయ్య అనే సామెత మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఉందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ అన్నారు. టిడ్కో గృహాల పరిశీలనలో భాగంగా సోమవారం జగ్గయ్య పేటలోని టిట్కో గృహాలను సిపిఐ బందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యునికి చిత్తశుద్ధి ఉంటే సొంతింటి కల నెరవేరబోతుందని కొండంత ఆశతో ఎదురుచూసిన గుండెకు రాష్ట్ర ప్రభుత్వవైఖరి పేదవాడికి కళ్ళల్లో నుంచి కన్నీరు మాత్రమే మిగిల్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్య పేట నియోజకవర్గం కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, అంబోజి శివాజీ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కె.వి భాస్కరరావు, పట్టణ సహాయ కార్యదర్శి మాశెట్టి రమేష్ బాబు, భోగ్యం నాగులు, జానీ, మెటికల శ్రీని వాసరావు, కమ్యూనిస్ట్‌పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



'హంతకులకు కొమ్ముకాస్తున్నారు'

ప్రజాశక్తి వత్సవాయి : అమర్నాథ్‌ను హత్య చేసిన వారికి సిఎం జగన్ కొమ్ముకాస్తున్నారని టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య విమర్శించారు. హత్యకు గురైన అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి సోమవారం నివాళులర్పించారు. వత్సవాయిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ బాపట్ల జిల్లా రేపల్లెలో హత్యకు గురైన గౌడ సామాజిక వర్గానికి చెందిన అమర్నాథ్, కుటుంబానికి ఎప్పుడు న్యాయం చేస్తారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు, జొన్నలగడ్డ రాధాకష్ణమూర్తి, ఆవుల రామారావు, ఉయ్యూరి అప్పారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

సాగునీటి కాల్వలు, డ్రైన్ల నిర్వహణపై కలెక్టర్ అసంతృప్తి

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా): జిల్లాలో సాగునీటి కాలువలు, డ్రైన్ల నిర్వహణ పనుల్లో తీవ్ర జాప్యం పట్ల జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జల వనరుల శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి జిల్లాలో సాగునీటి కాలువలు, డ్రైన్ల నిర్వహణ పనులు పురోగతి సమీక్షించారు. కష్ణా మధ్య విభాగం బందరు కాలువ క్రింద 33 పనులు చేపట్టిందన్నారు. యనమలకుదురు నుండి ప్రారంభమయ్యే ఈ పనులు అన్ని గ్రౌండ్ అయినప్పటికీ, పనులు ఆశించిన మేరకు ప్రగతి లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతప్తి వ్యక్తం చేశారు. ఖరీఫ్ పనులు ప్రారంభమైనా జిల్లాలో సాగునీటి కాలువలు డ్రైనేజీలలో గుర్రపు డెక్క, తూడు తొలగింపు పనులు, పూడికతీత పనులు ఆలస్యం కావడం పట్ల, అధికారుల పర్యవేక్షణ సరిగా లేదని సకాలంలో పనులు పూర్తి కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరించవద్దన్నారు. ఒక్కొక్క పని వారీగా కాంట్రాక్టర్ వివరాలు, వారికి వివిధ దశల్లో నిర్దేశించిన గడువు వివరాలు, ఇంతవరకు పూర్తయిన పనుల శాతం, మిగతా పనుల వివరాలతో మూడు రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఇరిగేషన్ పర్యవేక్షక ఇంజనీరును ఆదేశించారు. వారంలోగా మరల పనుల పురోగతిపై సమీక్షిస్తామన్నారు. ఈలోగా గుత్తేదారులతో అగ్రిమెంట్లన్నీ పూర్తి కావాలన్నారు. వారికి పనుల వివిధ దశల్లో గడువు నిర్దేశించాలని ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా గుత్తేదారులు పనులు పూర్తి చేసేలా సమగ్ర పర్యవేక్షణ చేయాలన్నారు. గడువులోగా పనులు పూర్తి చేయని గుత్తేదారులకు నోటీసులు జారీ చేయడం, అప్పటికి స్పందించకపోతే తదుపరి చర్యలు ఉంటాయన్నారు. ఇరిగేషన్ కెనాల్స్ బ్రాంచ్ కెనాల్స్ ఆక్రమించి కాలువను కుదించి సరిగా నీటి ప్రవాహం లేకుండా చేసే చర్యలు, ఆక్రమణలు అరికట్టాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీరు టిజెహెచ్ ప్రసాద్‌బాబు, ఈఈ కృష్ణారావు, డ్రైనేజీ ఈఈ విజయలక్ష్మి, ఇరిగేషన్ డిఈలు డిపిఓ నాగేశ్వరనాయక్ పాల్గొన్నారు.



రేపల్లె ఘటనపై టిడిపి నిరసన

ప్రజాశక్తి-చల్లపల్లి: వైసీపీ నాయకుల చేతిలో బలైన బిసి విద్యార్థి అమర్నాథ్‌గౌడ్ కేసులో నిందితులను వెంటనే శిక్షించాలని టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాంబాబు మాట్లాడుతూ రేపల్లెలో హత్యకు గురైన గౌడ సామాజిక వర్గానికి చెందిన అమర్నాథ్ కుటుంబానికి ఎప్పుడు న్యాయం చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దలు నిందితులకు వత్తాసు పలుకుతూ బాధితులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. అమర్నాథ్ సజీవ దహనం రాష్ట్రంలో శాంతిభద్రతల దుస్థితికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మోర్ల ప్రసాద్, టీడీపీ నాయకులు పరిసే మౌళి, రావి చిట్టి, మోర్ల శివ, తాత ప్రదీప్, బెల్లం కొండ అర్జునరావు, వేముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు:** మండలంలోని రొయ్యూరు, బొడ్డపాడు, చిన్న పులిపాక, వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, గరికపర్రు, కనకవల్లి, పెనమకూరు, దేవరపల్లి గ్రామాల్లో టిడిపి ఆధ్వర్యంలో అమర్నాథ్ గౌడ్‌కు నివాళులర్పించారు. తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరంకి వెంకటగురుమూర్తి, వీరపనేని శివరాం ప్రసాద్, చెన్నుపాటి శ్రీధర్, పరుశరాం, చిరుమామిళ్ల మోహన మంజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ:** స్థానిక టిడిపి కార్యాలయంలో అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ లుక్కా వెంకట పిచ్చయ్య, లుక్కా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు:** స్థానిక టిడిపి కార్యాలయంలో అమర్నాథ్‌గౌడ్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మాజీ ఛైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, జంపాన గుర్నాధరావు, పంద్రాజు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

బిసిలపై పెరుగుతున్న దాడులు : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలపై ప్రతిరోజూ దాడులు జరుగుతున్నాయని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర విమర్శించారు. సోమవారం స్థానిక నియోజకవర్గ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయలేని జగన్ బీసీలను ఉద్ధరిస్తారా అని ప్రశ్నించారు. బీసీలపై జరుగుతున్న దాడుల గురించి జగన్‌ని ప్రశ్నించే ధైర్యం ఆర్.కృష్ణయ్యకు లేదన్నారు. అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రంలోని బీసీలందరూ ఏకమై ఉద్యమ కార్యాచరణ


మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

ప్రకటిస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎంవి బాబాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తొలుత అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

జగనన్న సురక్ష కార్యక్రమం ఉంగుటూరు మండలంలోని వేంపాడు గ్రామ సచివాలయంనందు సోమవారం జరిగింది. ఎంపీడీవో శేషగిరిరావు మాట్లాడుతూ ఈ పథకం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. అనంతరం పలువురికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మండల స్థాయి ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు, మండల స్థాయి, గ్రామస్థాయి వైఎస్‌ఆర్సిపి నేతలు బ్యాంకు ప్రెసిడెంట్ గుహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ పెద్దలు, గ్రామ వాలంటీర్లు సచివాలయ ఉద్యోగులు గ్రామంలోని డ్వాక్రా గ్రూపులలోని లీడర్లు, సీసీలు జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. పిఓపిఆర్డి భాష కార్యక్రమాన్ని పరివేక్షించారు.

ప్రకృతి వ్యవసాయం ప్రశంసనీయం : ఆళ్ల

ప్రజాశక్తి-గన్నవరం: అమెరికాలో ఎన్‌ఆర్‌ఐలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయం ప్రశంసనీయమని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకటగోపాలకృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం అమెరికాలోని టెక్సస్ రాష్ట్రంలో ప్రకతి వ్యవసాయాన్ని ఆయన పరిశీలించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. వెల్ది ప్రదీప్‌చౌదరి, కొల్లూరు అశోక్, పాలడుగు రామకృష్ణ తదితరులు 'కృషి ప్రొడ్యూస్' అనే సంస్థను ఏర్పాటు చేసి 30 ఎకరాల్లో ఏ విధమైన క్రిమిసంహారక మందులు వాడకుండా సహజ సిద్ధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో గోంగూర, మునగ, బెండ, దోస, బీర తదితర కూరగాయలను సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లాకు చెందిన ఎన్ఆర్ఐలు తుమ్మల రాంబాబు, కాకర్ల సత్యనారాయణ, మూల్పురి రామకృష్ణ, తుమ్మల చంద్రశేఖర్, త్రిపురనేని ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.



నిధులు కాజేసిన వారిపై కేసు నమోదు

ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ డిమాండ్



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీల్లో అవినీతికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి, నగదును వెనక్కి రాబట్టాలని ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల సంఘం నాయకులు సోమవారం అడిషనల్ ఎస్పీ హరిబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమకు తెలియకుండా రాష్ట్రంలోని 12,918 గ్రామపంచాయతీల్లో దొంగలు పడ్డారని, రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోని సిఎఫ్ఎంఎస్ అకౌంట్లో ఉండాల్సిన రూ.8,660 కోట్లను దొంగిలించారని ఆరోపించారు. పంచాయతీ నిధులను అర్ధరాత్రి సమయంలో దొంగిలించిన రాష్ట్ర ప్రభుత్వంపై సైబర్ క్రైమ్ కింద కేసు నమోదు చేసి నిధులు తిరిగి వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. నిధులు మళ్లించడంతో గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతులు, అభివద్ధి పనులు చేపట్టలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తొలుత రాజకీయ పార్టీలకతీతంగా సర్పంచ్‌లు నగరంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోలి వసంతకుమార్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధికార ప్రతినిధి గల్లా తిమోతి, సంయుక్త కార్యదర్శి కాగిత గోపాలరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముప్పనేని రవికుమార్ రవిప్రసాద్, మండల ఉదయభాస్కర్, దావులూరు గ్రామ సర్పంచ్ కె.సీతారామయ్య, సర్పంచ్ సుశీల, కాకిరాల సుభాష్ చంద్రబోస్, బత్తిన దాస్ పాల్గొన్నారు.



ఒంగోలు ట్రిపుల్ ఐటిలో ఫాతిమాకు సీటు

ప్రజాశక్తి-గన్నవరం: స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి దావాజీగూడెంకు చెందిన షేక్ ఫాతిమా సాజియాబేగం ఒంగోలు ట్రిపుల్ ఐటిలో ప్రవేశం పొందినట్లు ప్రధానోపాధ్యాయురాలు వి.రజనికుమారి తెలిపారు. సోమవారం స్కూల్లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. సీటు రావడానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సాజియాబేగం అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు: పామర్రు మండలం కనుమూరు గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులకు దేవినేని ఆర్మీ లయన్, ఇంజనీర్ రావి సురేష్‌బాబు రూ.3 వేలు చొప్పున ఆర్థిక సాయం అందేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొడాలి సుఖవేణి, మాజీ ఎంపీపీ మురళిధర్, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, సుధాకర్, ఫణింద్రనాథ్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-పెడన: స్థానిక పల్లోటి స్కూల్లో సోమవారం పెడన ఎస్ఐ రవి చంద్రకుమార్ ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ప్రతిఒక్క ఆటో డ్రైవరు యానిఫార్మ్ తప్పనిసరిగా ధరించాలన్నారు. స్కూలు కరస్పాండెంట్ ఫాదర్ జోజిరెడ్డి మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు వారు తీసుకొని వచ్చే విద్యార్థులను తమ సొంత పిల్లల్లా బాధ్యతగా, ప్రేమగా చూడాలని, వారిని సురక్షితంగా తీసుకెళ్లాలని అన్నారు.

'నాడు-నేడు పనులను త్వరగా పూర్తి చేయాలి'

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: నాడు నేడు ద్వారా మండలంలోని పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఈఓ 1 జగన్మోహనరావు ఎంఇఓ 2 గోపాలరావు కోరారు. నాడు నేడు నిర్మాణ పనుల లో భాగంగా స్థానిక మండల పరిషత్ సమావేశంపు హాలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు నేడు పాఠశాల నూతన భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి జిల్లాలోని మొదటి స్థానం తీసుకురావాలని ఉపాధ్యాయులను కోరారు.

లయన్స్ క్లబ్ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-చల్లపల్లి: ప్రపంచవ్యాప్తంగా 210 దేశాల్లో లయన్స్ క్లబ్ సేవలు అందిస్తోందని లయన్స్ క్లబ్ రాష్ట్ర నాయకులు, ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ లింగం శివశంకర్ అన్నారు. చల్లపల్లి లయన్స్ క్లబ్ కార్యాలయంలో లయన్స్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ మిరియాల వెంకటేశ్వరరావు నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. చల్లపల్లి విఆర్‌కె నగర్ నూతన అధ్యక్షులుగా మోపిదేవి వెంకటేశ్వరరావు, రాయపాటి రాధాకృష్ణ బాధ్యతలు చేపట్టారు. క్లబ్ ఆధ్వర్యంలో తొలి సేవా కార్యక్రమంగా మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన ఏడుగురు విద్యార్థులకు నగదు బహుమతులు, నోట్ బుక్స్, గ్రామర్ బుక్స్ అందచేశారు. క్లబ్ సభ్యులు అన్నవరపు పాండురంగారావు ఆధ్వర్యంలో దేవరకోటకు చెందిన అగ్ని ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం, ఐఐటీ టాపరుకు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కంకణాల శ్రీనివాసరావు, జిల్లా సీనియర్ నాయకులు వైపీసీ ప్రసాద్, సిహెచ్.శ్రీనివాసరెడ్డి, పీఎన్ విజయబాబు, నర్రా సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-చల్లపల్లి: ఏపీ పీజీ సెట్ ఫలితాలలో (2023-24) స్టేట్ ర్యాంకులను సాధించిన శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులను సెక్రటరీ, కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు అధ్యాపక బందం



విద్యార్థులను సోమవారం కళాశాల ఆవరణలో అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి రమేష్ బాబు మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన దోనేపూడి సుమన (కెమిస్ట్రీ) 289 ర్యాంకు, మేడం సంధ్యారాణి (కెమిస్ట్రీ)- 570 ర్యాంకు, కొలుసు కష్ణ తులసి(ఫిజిక్స్)- 697 ర్యాంకు, ఆళ్ల శ్రీ నాగ హరి(కెమిస్ట్రీ)- 2177 ర్యాంకు, దేవన బోయిన ప్రవీణ్(కెమిస్ట్రీ)- 2778 ర్యాంకు, ఆళ్ల బాల వెంకట సాయి(కెమిస్ట్రీ)- 2797 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.

అర్హులందరికీ పథకాలు



ప్రజాశక్తి - వన్‌టౌన్ : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ ప్రభుత్వ పథ కాలు అందుతాయని పశ్చి మ శాసనసభ్యులు వెలం పల్లి శ్రీనివాసరావు అన్నా రు. స్థానిక పశ్చిమ నియోజ కవర్గంలోని 49,50 వ డివిజన్‌లలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులకు సంబంధిత ధృవీకరణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు అందరూ విజయవంతంగా చేస్తున్నారు. గడప గడపలో వచ్చిన సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, 50వ డివిజన్ వైసీపీ నాయ కురాలు బంక విజయ, బిసి మహిళా నాయకురాలు బంక చాముం డేశ్వరి,49వ డివిజన్ కార్పొరేటర్ బుల్లావిజయ్‌కుమార్, పాల్గొన్నారు.

ట్యూషన్ సెంటర్ ప్రారంభం



ప్రజాశక్తి - వన్‌టౌన్ : చదువు ఎవరి సొత్తుకాదు. కష్టపడి చదివితే ఎటువంటి వారయి నా ఉన్నత స్థానానికి చేరవచ్చు అని విశ్వమానవ సంక్షేమ సంఘం వ్యవస్థా పకులు పి.మస్తాన్‌రావు అన్నారు. సోమవారం గొల్ల పాలెంగట్టు వాటర్ టాంక్ వీధిలో నీలాపు గోవింద్ యింటివద్ద విశ్వ మానవ సంక్షేమ సంఘం, అమరావతి బాలోత్సవం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్యూషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభిస్తూ మాట్లాడారు. ట్యూషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న స్థానిక 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు అమరావతి బాలోత్సవం కార్యదర్శి యు.వి.రామరాజు మాట్లాడుతూ పేద ప్రజలు నివసించే ప్రాంతాలలో ట్యూషన్ సెంటర్లు ప్రారంభిస్తున్నామన్నారు. ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఇవి నడుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావతి బాలోత్సవం ట్యూషన్స్ బాధ్యులు పి. ఐజాక్ న్యూటన్, ట్యూషన్ టీచర్ ఎస్‌కె జాన్ బి, ట్యూషన్ బాధ్యులు జి నాగరాజు, పాల్గొన్నారు.

దుర్గమ్మకు ఆలయ ఇఒ సారె సమర్పణ



ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆషాఢ మాసం ముగింపు సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు సోమవారం దుర్గమ్మకు పవిత్ర సారె సమర్పిం చారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డి వద్ద ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్య నిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది ఆలయ వైదిక సిబ్బందిచే పూజలు నిర్వ హించారు. అనంతరం మహామండపం ఆరవ అంత స్తులో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, అందరికీ ఆశీర్వాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి పి గురుప్రసాద్, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ దంపతుల వారు, ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ఎంఎల్‌ఎ కొడాలి నాని



దుర్గమ్మను మాజీ మంత్రి, గుడివాడ శాసన సభ్యులు కొడాలి వెంకటేశ్వర రావు (నాని) సోమవారం కుటుం బసభ్యులతో కలిసి శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయా నికి విచ్చేశారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

ట్రిపుల్ ఐటీకి ముగ్గురు విద్యార్థులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని నాగులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి గణేష్, ఆదర్శ పాఠశాల విద్యార్థి అక్షయ్ కుమార్, గీతాంజలి హైస్కూల్ విద్యార్థిని వేల్పుల చరిత ట్రిపుల్ ఐటిలో ప్రవేశానికి అర్హత సాధించినట్లు ఎంఇఒ పి రమేష్ తెలిపారు. మండల విద్యాశాఖ వారికి అభినందనలు తెలిపారు.

తొలగించిన రైల్వే కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ఎ. కమల డిమాండ్



ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ రైల్వేస్టేషన్లో సుమారు 250 మంది రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను కొత్త కాంట్రాక్టర్ తొలగించడం అన్యాయమని శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ఎ.కమల అన్నారు. తొలగించిన వారందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఐదు రోజులుగా ఆందోళన చేస్తున్న రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు ఆమె సోమవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వారంతా 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, గతంలో పనిచేసిన కాంట్రాక్టర్ గిరికే తిరిగి కొత్త కాంట్రాక్ట్ రావడంతో, అంతమంది కార్మికుల తనకు అవసరం లేదని వారిని తొలగించడం దుర్మార్గమన్నారు. ఈ 15 ఏళ్ల కాలంలో వచ్చిన ఏ కాంట్రాక్టర్ ఇంత దుర్మార్గంగా మొండిగా వ్యవహరించలేదని అన్నారు. కానీ ఈ కాంట్రాక్టర్ మాత్రం పేద మహిళలని చూడకుండా తీసుకోనంటే తీసుకోనని మొండిగా వ్యవహరించడం ఏమాత్రం సబబు కాదని ఆమె పేర్కొన్నారు. వీరంతా దళిత బలహీన వర్గాలకు చెందిన పేద మహిళలని, వీరిలో ఒంటరి మహిళలు, భర్త చనిపోయిన మహిళలు ఎన్నారని ఇదే వారి జీవనాధారంగా ఉన్నవారున్నారని ఆమె పేర్కొన్నారు. కాంట్రాక్టర్‌తో చర్చలు జరిపినా, సంబంధిత రైల్వే అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి శాంతియుతంగా తమ ఆందోళన కొనసాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ తన మొండివైఖరిని వీడి, యూనియన్ నాయకులతో చర్చలు జరిపి, కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి, ఈ.వి నారాయణ, ప్రసన్న, లావణ్య, సుజాత , తదితర రైల్వే కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

సివిఆర్ ఫ్లైవోవర్‌పై రోడ్డు నిర్మించాలని వినతి



ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రమాదాలకు నిలయంగా ఉన్న చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ పై రోడ్డు వేయాలని కోరుతూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావుకు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో సోమ వారం వినతిపత్రం సమర్పించారు. ఫ్లై ఓవర్ సమస్యలపై కలెక్టరుకు జి.కోటేశ్వర రావు వివరిస్తూ ఈ రోడ్డు గుంతలతో అధ్వానంగా ఉండటం వలన తరచూ ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయని మైలవరం జక్కంపూడి నైనవరం ప్రాంతాల మీదుగా నగరంలోకి రాకపోకలు సాగించేవారు. ఈ రోడ్డును పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఢిల్లీరావును కోరగా వెంటనే సానుకూలంగా స్పందించి ఆర్అండ్‌బి అధికారులతో, పర్యవేక్షించి, సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శి వర్గసభ్యులు తాడి పైడియ్య, కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తుల ఆట కట్టించేందుకు సోదాలు



ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ, వన్‌టౌన్‌లోని అసాంఘిక శక్తులకు అవకాశం లేకుండా అక్రమ రవాణా, నిషేధిత పొగాకు, గంజాయి వంటి విక్రయాలకు మరియు గంజాయి త్రాగే వారికీ, బ్లేడ్ బ్యాచ్ వారికీ అడ్డుకట్ట వేసేందుకు వన్‌టౌన్ పోలీసులు సోమవారం విస్తృత సోదాలు చేపట్టారు. సీఐ రావి సురేష్ రెడ్డి వారి సిబ్బందితో కలిసి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తారాపేట, రైల్వే స్టేషన్ వెస్ట్ బుకింగ్ వైపు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రావి సురేష్ రెడ్డి మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై, నేరస్తుల కదలికలపై నిఘా ఉంటుందన్నారు. అలాగే స్థానిక ప్రజలతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై తమ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్సైలు శంకరరావు, రఘునాథ్, రమ్యశ్రీ, సత్య మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌పై అవగాహన



ప్రజాశక్తి తిరువూరు : మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో ఆరోగ్య సమస్యలు తీవ్రంగా తలెత్తుతున్నాయని, ఫలితంగా ఆసుపత్రుల్లో రూ.లక్షలు ఖర్చు పెట్టాల్సి వస్తుందని స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ మూడు రాష్ట్రాల అధికార ప్రతినిధి వినోద్ కుమార్ అన్నారు. స్టార్ హెల్త్ తిరువూరు బ్రాంచ్ కార్యాలయంలో ఏజెంట్లకు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రజారోగ్యానికి ఎలా ఉపయోగపడుతుందనే దానిపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ తీసుకున్న పాలసీ ప్రకారం స్టార్ హెల్త్ కంపెనీయే వైద్య ఖర్చులు భరిస్తుందని తెలిపారు. తొలిసారిగా తిరువూరు బ్రాంచ్‌కి వచ్చిన సందర్భంగా వినోద్‌ను, ఏరియా మేనేజరును శివ నాగేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ విజయ్ కుమార్, ప్రోడక్ట్ సేల్స్ సీనియర్ మేనేజర్ ఎస్.కె.అక్బర్, ఆపరేటర్ దుర్గా ప్రసాద్ ఏజెంట్లు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులను ఆదుకోవాలి

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి



ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎపి ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) ఎల్.శ్రీధర్ రెడ్డిని సోమవారం కరెన్సీ నగర్‌లోని ఆయన కార్యాలయం లో ఏపి విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలిశారు. మహిళలు ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు ద్వారా ఉపాధి పొందేందుకు, చిరు వ్యాపారులు చేసుకొనేందుకు ప్రధానమంత్రి సుక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (పిఎంఎఫ్ఎంఇ) ద్వారా అవగాహన కల్పించి ప్రోత్సహించాలని వినతిపత్రం అందజేశారు.

టిడిపి నిరసన

ప్రజాశక్తి ఎ.కొండూరు : బాపట్ల జిల్లాలో హత్యకు గురైన టెన్త్ విద్యార్థి అమర్నాథ్ గౌడ్ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి ఆధ్వ ర్యాన మండలం లోని చీమలపాడు



నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

మెయిన్ రోడ్డు సెంటర్లో నిరసన తెలిపారు. వైసిపికి చెందిన పాముల వెంకటేశ్వరరెడ్డి, అతని అనుచరులు ముగ్గురు కలిసి అకారణంగా ఆ విద్యార్థిని కొట్టి, పెట్రోల్ పోసి తగలబెట్టారని, వారిని చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి, తిరువూరు ఎఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బెజవాడ శంకర్ పాల్గొన్నారు.



'మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు'

ప్రజాశక్తి -మైలవరం : మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఏసిపి ఎం.రమేష్ హెచ్చరించారు. మైలవరం సర్కిల్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం, బస్సు డ్రైవర్లతో రోడ్డు విద్యార్థి భద్రత అనే అంశంపై స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాల ఆవరణలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మోహన్ రెడ్డి, ఎస్సైలు హరిప్రసాద్, ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గణపతిరావు రోడ్డు, కెటి రోడ్డులో పెండిం గ్ పనులను త్వరిత గతిన పూర్తి చేసి పూర్తిస్థాయిలో ప్రజలకు అందు బాటులోకి తేవాలని జనసేన నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార పోతిన వెంకట మహేష్ డిమాం డ్ చేశారు. సోమవారం జన సైనికులతో కలసి ఆయన ఆయా రోడ్లను పరిశీలించారు. నెహ్రూ బొమ్మ, కష్టవేణి మార్కెట్, మిలాఫ్ హో టల్ టర్నింగ్ జంక్షన్‌లను వేగవంతంగాపూర్తి చేయా లన్నారు. ఈ కార్యక్ర మంలో 53వ డివి జన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు



సంక్షేమ కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నవరత్న పథకాలలో భాగంగా ఈ నెలలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే సంక్షేమ కార్యక్రమాల పోస్టర్‌ను రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ సోమవారం ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ కార్యక్రమాలను దళితబడుగు బలహీనవర్గాల మైనార్టీలు గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస కుమార్‌తో పాటుగా పొదిలి చంటి బాబు, ఆల్లం పూర్ణ చంద్రరావు, బి.దుర్గా ప్రసాద్, నూకల వాసు, సలీం పర్వేజ్ ,నామాల అశోక్, మేళం చిన్నా తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయి గోదాములో తనిఖీలు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక సివిల్ సప్లయి గోదాములో జిల్లా సబ్ కలెక్టర్ అదితి సింగ్ తని ఖీలు నిర్వహిం చారు. సోమ వారం ఆమె సాధారణ తని ఖీల్లో భాగంగా గోదా మును సంద ర్శించి పరిశీలిం చారు. ఈ సంద ర్భంగా ఆమె బియ్యం నిల్వలను,



నాణ్యతను నిర్వహణ తీరును పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సివిల్ సప్లయి అధికారులకు కొన్ని సలహాలు, సూచ నలు చేశారు. ఈ తనిఖీల్లో తహశీల్దార్ శ్రీని వాస్, సివిల్ సప్లయి అధికారులు పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలను పరిష్కరించాలి : కలెక్టర్



అధికారులకు అర్జీలు అందజేస్తున్న ప్రజలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరిం చేందుకు ప్రత్యేక దష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ కిషోర్ లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి పలు ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించారు. సంబంధిత అధికారులను పిలిపించి అర్జీల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈనెల 19వ తేదీన ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మచిలీపట్నం నియోజకవర్గస్థాయి అభివద్ధి సమీక్ష సమావేశం అనంతరం 11 గంటలకు అక్కడే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి సంబంధించిన వివరాలను వెంటనే సంబంధిత అధికారులు కలెక్టరేట్ కు, జిల్లా పరిషత్ సీఈవోకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జ్యోతి బసు, డి ఆర్ డి ఎ, డ్వామా పిడిలు పిఎస్ఆర్ ప్రసాద్, జి వి సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిఎస్ఓ పార్వతి, డిఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, బీసీ సంక్షేమ అధికారి లక్ష్మీ దుర్గ, డి సి హెచ్ ఎస్ ఇందిరా దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ జగన్నాథరాజు, పంచాయతీరాజ్ ఎస్ ఈ విజయకుమారి, ఎల్డీఎం జయవర్ధన్, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి అబ్దుల్ షాహిద్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, ఉద్యాన అధికారి జే. జ్యోతి, పౌరసరఫరాల సంస్థ డీఎం శ్రీధర్, జిల్లా మత్స్యశాఖ పశుసంవర్ధక శాఖల అధికారులు శ్రీనివాసరావు ,డా.దివాకర్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు :

పునరావాసం కల్పించి న్యాయం చేయాలి

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం విస్తరణలో తాము ఇల్లు కోల్పోయామని తమకు పునరావాసం ఇతర వసతులు కల్పించి న్యాయం చేయాలని నిర్వాసితులు టీ యేసురత్నం అర్జీ అందజేశారు.

మూడు చక్రాల మోటార్ వాహనాలు వెంటనే అందించాలి

మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో మూడు చక్రాల మోటార్ వాహనాలకోసం పదిమంది లబ్ధిదా రులను గుర్తించారని వాహనాలు వచ్చి చాలా నెలలు కావస్తున్న ఇంతవరకు ఇవ్వలేదని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక కష్ణా జిల్లా కమిటీ అధ్యక్షులు జన్ను లక్ష్మణ్, కార్యదర్శి ఎన్ సత్యనారాయణ వినతిపత్రం అందజేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆలింకో కంపెనీ ఉపకరణాలు కూడా ఇంకా ఇవ్వలేదని వాటిని తమకు అందజేసి న్యాయం చేయాలని కోరారు.

స్మశాన వాటికకు స్థలం కేటాయించండి : గ్రామస్తులు

గూడూరు మండలం మద్దిపట్ల గ్రామస్తులు కే నాగరాజు ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సి కులానికి చెందిన తమకు 40 సంవత్సరాల నుండి స్మశానం లేక మురుగు కాలువ గట్టు పక్కన ఉన్న స్థలంలో చనిపోయిన వారిని పూడుస్తూ చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమకు 50 సెంట్ల భూమిని స్మశానం కోసం ఇప్పించాలని విజ్ఞప్తి చేస్తూ అర్జీని అందజేశారు.

కాలుష్య సమస్యలకు శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలి : రైతులు

కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామం రైతులు కళ్యాణి, మణికంఠ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం దౌర్జన్యంగా దుర్వాసనతో కూడిన కలుషిత వ్యర్ధాలను మురుగునీరు నేరుగా పంటకాలువలో కలుపుతున్నారన్నారు. దాంతో తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని కాలుష్యం నుండి తమను రక్షించి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.

అతిథి ఉపాధ్యాయుల నియామకాల్లో అవినీతిపై విచారణ నిర్వహించాలి

విద్యార్థులకు నీతి బోధన చేసి ఆదర్శంగా నిలవాల్సిన ప్రిన్సిపల్స్, ప్రభుత్వ జీవో గైడ్లైన్స్ కి తూట్లు పొడుస్తూ నియామకాలు అనేవి అక్రమార్గాన జరుపుతూ లంఛాలకు అమ్ముడుకుపోయి టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ పోస్టులను అమ్ముకుంటున్నరని దీనిపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలి మచిలీపట్నంకు చెందిన గణేష్ వినతిపత్రం అందజేశారు.

సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామవార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కష్ణాజిల్లా అధ్యక్షులు జి..గోపిచంద్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ పి.రాజబాబు ను కలసి ఉద్యోగులు వినతి పత్రం అందించారు. కష్ణాజిల్లాలో మొదటి నోటిఫికేషన్ ద్వారా నియమితులై గత సంవత్సరం జూలై 1 వ తేదీ నుంచి రెగ్యులర్ పేస్కేల్ తీసుకుంటున్న సచివాలయ ఉద్యోగులందరికీ ఈ నెల నుంచి ఫండమెంటల్ 24 మరియు 26 ప్రకారం "వార్షిక ఇంక్రిమెంట్స్" ను మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లాలో రెండవ నోటిఫికేషన్ ద్వారా నియమితులైన డిజిటల్ అసిస్టెంట్లు 52 మందికి, పసు సంవర్ధక శాఖ సహాయకులు 53 మందికి ఇంకా ప్రొబేషన్ డిక్లరేషన్ పూర్తి కాలేదని, వీళ్ళందరూ తీవ్ర ఆందోళన చెందుతున్నారని, కాబట్టి అందరికీ ప్రొబేషన్ డిక్లేరేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ వార్షిక ఇంక్రిమెంట్ మంజూరుకు అన్ని డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని, మిగిలిన అందరికీ ప్రొబేషన్ డిక్లరేషన్ పూర్తి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మోహన్ కష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కాంతారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులు వాసు, సంఘ నాయకులు రేవంత్ లు పాల్గొన్నారు.



కార్యకర్త కుటుంబానికి వర్ల పరామర్శ

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం, భట్లపెనుమర్రు గ్రామంలో ఇటీవల చనిపోయిన టీడీపీ సీనియర్ కార్యకర్త పెరుమాళ్ల.శ్రీనివాసరావు కుటుంబాన్ని పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా సోమవారం సాయంత్రం పరామర్శించారు. చనిపోయిన కార్యకర్త చిత్రపటానికి పార్టీ కార్యకర్తలతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను దగ్గరకు తీసుకుని ఓదార్చి సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబానికి పార్టీ అన్ని వేళలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. గొట్టిపాటి వెంకట్రావు మిత్రమండలి సౌజన్యంతో రూ.20వేల ఆర్థికసాయాన్ని కుమార్ రాజా తన చేతులు మీదుగా కార్యకర్త కుటుంబానికి అందజేశారు. పార్టీకోసం పనిచేసిన వారి కుటుంబాలకు పార్టీ వెన్నుదన్నుగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని శ్రీనివాసరావు చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.

విద్యుత్ స్తంభాల సమస్య పరిష్కారం

- 'ప్రజాశక్తి' వార్తకు స్పందన



విద్యుత్ స్తంభాలు నిలబెడుతున్న కార్మికులు

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : ఉంగుటూరు మండలం ఎలుకపాడు గ్రామంలో ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలను నిలబెట్టించి విద్యుత్ శాఖ అధికారులు సమస్య పరిష్కరించారు. ప్రజాశక్తి దినపత్రికలో 'ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలు' అనే శీర్షికతో వచ్చిన వార్తకు అధికారులు తక్షణమే స్పందించారు. సోమవారం ఉంగుటూరు విద్యుత్ శాఖ ఏఈ ప్రకాష్ ఆధ్వర్యంలో పనులు పూర్తి చేశారు. శరవేగంగా విద్యుత్ స్తంభాల కు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు, సిపిఎం పార్టీ గ్రామ శాఖ డిమాండ్ మేరకు 24 అవర్స్ కరెంట్ సప్లై గల కరెంట్ స్తంభాలను ఉంగుటూరు ఏ ఈ ప్రకాష్, ఎల్ఐ వెంకటేశ్వర్లు, లైన్మెన్ రవికుమార్, జేఎల్ఎం టు ఫణి కుమార్ దగ్గరుండి కార్మికులతో ఒరిగినటువంటి స్తంభాలను నిలబెట్టి పని పూర్తి చేశారు. రైతులకు, ప్రజలకు పశువులకు ఎటువంటి హాని కలగాకుండా స్తంభాలను సరిచేశారు. సమస్య పరిష్కరించినందుకు అధికారులకు గ్రామస్తులు, సిపిఎం నాయకులు అజ్మీర వెంకటేశ్వరరావు, మాతంగి సంతోష్ ధన్యవాదాలు తెలిపారు.



ఉపకులపతిని కలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

కృష్ణా వర్సిటీ ఉపకులపతిని కలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్సిటీ నూతన ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన జి జ్ఞానమణిని సోమవారం మర్యాదపూర్వకంగా కృష్ణాజిల్లా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కృష్ణా జిల్లా కార్యదర్శి ఎస్ సమరం, జిల్లా ఉపాధ్యక్షుడు వి. కీర్తి ,జిల్లా సహాయ కార్యదర్శి సీహెచ్.రాజేష్, జిల్లా నాయకులు దత్తు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ సమస్యలపై ప్రస్తావించడం జరిగిందనీ, యుద్ధం ప్రాతిపదికగా పనులను ప్రారంభిస్తామని, కృష్ణ యూనివర్సిటీ హాస్టల్ ని త్వరగా పూర్తి చేస్తామని, ఎగ్జామ్స్ రిజల్ట్స్ త్వరగా ఇస్తామని ఉపకులాపతి జ్ఞానమని హామీ ఇచ్చారన్నారు.

పాఠశాలకు కుర్చీలు, ప్లేట్లు అందజేత



ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం సూరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం చుక్కపల్లి చారిటబుల్ ట్రస్ట్ తరపున చుక్కపల్లి సుధ పాఠశాలకు 23 కుర్చీలు, మధ్యాహ్న భోజన పథకానికి 150 ప్లేట్స్ విద్యార్థులకు అందించారు. 10వ తరగతి విద్యార్థులకు నైతిక విలువలను కలిగి ఉండి, క్రమశిక్షణతో ఉంటే, ఉన్నతమైన స్థానాన్ని పొందవచ్చని తెలియ జేశారు. అనంతరం ఉపాధ్యాయులు శాలువా, మొమెంటోతో సుధను సత్కరించారు.

రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

- వీరంకిలాకు కెడిసిసి బ్యాంక్ మేనేజర్ టి.ఉదయ్‌కుమార్



ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతు వైభవమే కృష్ణాజిల్లా కేంద్ర సహకారబ్యాంక్ (కెడిసిసి) లక్ష్యమని పమిడిముక్కల మండలం వీరంకిలాకు బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ టి.ఉదయ్‌కుమార్ చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. నిరంతరం రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పొలముంటే విద్యారుణాలు, బంగారంపై రుణంతోపాటు ఓవర్‌డ్రాఫ్ట్, పెళ్లికి బంగారం కొనుగోలుకు తోడ్పాటు, క్యాష్ క్రెడిట్ సౌలభ్యం ఉందన్నారు. వ్యాపారాలకు రుణం, జాతీయ బ్యాంకుల కన్నా మెరుగైన రీతిలో సేవలు అందించాలనే లక్ష్యమని చెప్పారు. డిపాజిటర్లలో నమ్మకం పెంపొందించటం ద్వారా డిపాజిట్లు క్రమంగా పెరుగుతున్నాయన్నారు. వ్యవసాయ, ఉద్యాన, పాడి, మత్స్య, సహకార రంగాలను అన్ని విధాలా ప్రోత్సహిస్తూ అన్నదాతలకు అండదండగా కెడిసిసి నిలుస్తుందన్నారు. వ్యవసాయం బలోపేతం చేస్తున్న రైతుల సంక్షేమానికి కెడిసిసి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు అవసరమైన రుణాలను వివిధ పథకాల ద్వారా అందజేస్తున్నామన్నారు. రైతులకు అవసరమైన రుణాలు, బీమా సదుపాయాలు, పిల్లల చదువులు, విదేశీ విద్య వంటికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. వీరంకి కెడిసిసి బ్యాంక్ బ్రాంచి పరిధిలో పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం,చోరగుడి, గుడిపూడిపాలెం, మేడూరు, అగినపర్రు, హనుమంతపురం, కపిలేశ్వరపురం, ఐలూరు, అమీనాపురం గ్రామ ప్రాథమిక సహకార పరపతి సంఘాలు (పిఎసిఎస్)లు పనిచేస్తున్నాయన్నారు. రైతులకు రుణాలను అందించటమే కాకుండా డిపాజిట్ల సేకరణ కూడా పెద్ద ఎత్తున చేస్తున్నామన్నారు. కృష్ణాజిల్లా కేంద్ర సహకారకేంద్ర బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జిల్లాస్థాయిలో అధికారుల సహాయ సహకారాలతో అనేక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రైతులకు వ్యవసాయానికి అవసరమైన రుణాలను సకాలంలో అందజేస్తున్నామన్నారు. వారి పిల్లల చదువుకు కూడా రుణాలు మంజూరు చేస్తున్నా మన్నారు. విదేశాలకు ఉన్నత చదువుల నిమిత్తం వెళ్లే విద్యార్థులకు సైతం రుణాలను అందజేస్తున్నామన్నారు. కృష్ణాజిల్లా సహకార బ్యాంకు ద్వారా వాణిజ్య బ్యాంకులకు ధీటుగా అన్ని తరగతుల ప్రజలకు వివిధ రుణాలు, పథకాలు, బీమా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఉంగుటూరు మండల అధ్యక్ష కార్యదర్శులు మాతంగి సంతోష్ కుమార్, కడవకల్లు రామరాజు సోమవారం డిమాండ్ చేశారు. విలేకరులతో వారు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా కేంద్రం ఇచ్చి నిధులతో గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేయించి అవార్డులు రివార్డులు తీసుకుంటూ ఆ పని చేయించే వారికి వేతనాలు ఇవ్వకుండా ఉంచటం అనేది చాలా దురదష్టకరమని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు చెల్లించ గాపోతే వారు ఏ విధంగా జీవనం గడుపుతారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ జిల్లావ్యాప్తంగా కూడగట్టి ఆందోళన చేపడతామని చెప్పి హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏ. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



క్రైస్తవులపై దాడులకు నిరసనగా ర్యాలీ

ప్రజాశక్తి - కంచికచర్ల

దేశంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని కంచికచర్ల, వీరులపాడు మండలాల ఫెలోషిప్ పాస్టర్లు, దైవ సేవకులు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దారుణ హింసకాండను నిరసిస్తూ కంచికచర్లలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఫిలోషిప్ పాస్టర్ దైవ సేవకులు బంక నెహెమియా బిఎస్ పాల్ ఆధ్వర్యంలో స్థానిక చెరువు కట్ట వద్ద నుంచి మార్కెట్ యార్డ్ వరకు ప్లకార్డులు చేతబూని శాంతియుత ర్యాలీ నిర్వహించారు. బంక నేహేమియా, బిఎస్.పాల్ పాల్గొన్నారు.

గేదెల కాపరి దుర్మరణం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని కన్నెవీడుకు చెందిన గేదెల కాపరి రాయల సైదులు(60) సోమవారం మరణించాడు. రోజువారీగా గేదెలు కాయటానికి వెళ్లే సైదులు మున్నేరులోని పొక్లయిన్ తీసిని గుంటలో పడి మరణించాడు. గేదెలు ఇంటికి వచ్చినా ఆయన రాకపోవడంతో కుటుంబ సభ్యులు మునేరులోకి వెళ్లి పరిశీలించారు. పొక్లయిన్‌తో తవ్విని గోతిలో పడి మరణించి ఉండడాన్ని గుర్తించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఓ కుమారుడు గతంలోనే చనిపోయాడు. వత్సవాయి ఎస్ఐ అభిమన్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.



టిడిపితోనే అభివృద్ధి సాధ్యం : బేగ్

ప్రజాశక్తి - వన్‌టౌన్

టిడిపి 41వ డివిజన్ అధ్యక్షులు షేక్ సుభాని, క్లస్టర్ ఇంచార్జ్ సయ్యద్ కరీముల్లా ఆధ్వర్యంలో సోమవారం భవానీపురం చైతన్య అపార్ట్‌మెంట్ వద్ద నుండి 'భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తేనే ముస్లిం సోదరుల రక్షణ ఉంటుందని, ప్రత్యేక బడ్జెట్, సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గడ్డం ప్రసన్న ఆంజనేయులు పాల్గొన్నారు.

'సాధికార భవనాల నిర్మాణం ఎక్కడ'

ప్రజాశక్తి - కంచికచర్ల



అధికార పార్టీ ప్రజాప్రతినిధులు అట్టహాసంగా శంకుస్థాపన చేసిన వైఎస్ విజయమ్మ సాధికారిక భవనాలను తక్షణమే నిర్మించాలని బిఎస్‌పి ఎంపిటిసి సభ్యులు బర్రె ఉదయ్ కిరణ్ డిమాండ్ చేశారు. స్థానిక సంజీవనగర్, అంబేద్కర్ కాలనీల్లో నాలుగేళ్ల క్రితం ఎంఎల్ఎ డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు దళిత డ్వాక్రా మహిళల కోసమని అట్టహాసంగా ఈ భవనాల నిర్మాణానికి శిలాఫలకం వేశారని గుర్తుచేశారు. ఆ శిలాఫలకం కూడా కూలిపోయి ప్రభుత్వ పెద్దలను వెక్కిరిస్తున్నాయని విమర్శించారు.

మొదటిపేజీ తరువాయి

ఆ రోడ్లపై ప్రయాణం... ప్రమాదం

అటకెక్కడం, పలు రోడ్లు మధ్యలోనే నిర్మాణాలు నిలిచిపోవడంతో ఆర్అండ్ బి రహదారులు అధ్వానంగా మారాయి. రహదారులు గోతులు, రాళ్లతో నిండిపోయాయి. దీంతో ప్రయాణాలు ప్రమాదకరంగా మారాయి. చల్లపల్లి-పామర్రు, గుడివాడ -కంకిపాడు, అవనిగడ్డ-కోడూరు, చిన్నాపురం- కోడూరు మధ్య రహదారులు కనీస మరమ్మతులకు నోచుకోలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారులపై ఏర్పడిన గోతుల్లో వర్షం నీరు నిలిచింది. రోడ్లపై వెళ్లే క్రమంలో గోతులు కనపడక వాహదారులు వాటిలో పడి పోతున్నారు. వాహనాలకు సంబంధించిన యాగ్జిల్స్, టైర్లు ఊడిపోతున్నాయి. ఆటోలు తిరగబడుతున్నాయి. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఈ రహదారులపై ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఎన్‌డిబి బ్యాంకు నిధులు రూ.233.47 కోట్లతో ఉమ్మడి కృష్ణాజిల్లాలో 13 రోడ్లు 140.69 కిలో మీటర్ల అభివృద్ధి చేయాల్సి ఉంది. రెండేళ్ల క్రితం ఈ రహదారుల నిర్మాణం మొదలెట్టారు. అయితే ప్రభుత్వం బిల్లులు సకాలంలో విడుదల చేయక పోవడంతో నిర్మాణం ముందుకు సాగడం లేదు. కాంట్రాక్టర్లు మధ్యలోనే ఈ రోడ్ల పనులను నిలిపేశారు. కొన్ని రోడ్లపై కంకర పరిచి వదిలేశారు. మరికొన్ని రోడ్లను చదును చేయడానికి పొక్లెయినర్లతో తవ్వి అలాగే వదిలేశారు. ఈ రహదారుల నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. తేలప్రోలు, ఉయ్యూరు, వల్లూరు రోడ్డు, కౌతవరం, నిడుమోలు, ఐలూరు తదితర రోడ్లపై కంకర పరిచి వదిలేశారు. ఈ రోడ్లపై తరుచూ ద్విచక్ర వాహనాలు స్కిడ్ అయిపడిపోతున్నాయి. దీంతో వాహనదారులు గాయాలపాలవుతున్నారు. మచిలీపట్నం-కమ్మవారి చెరువు వయా చిన్నాపురం రోడ్డు గోతులు తవ్వి వదిలేశారు, ఈ రోడ్డుపై ఆటోలు, కారులు తిరగలేని పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డులో ఆటోలు తిరగబడిన సంఘటనలు చోటు చేసుకున్నాయి.

జగనన్నా..! కనికరం సున్నా..!!

దరఖాస్తు చేసుకున్నాడు. దీనికి మొవ్వ పిహెచ్‌సి వైద్యుని సర్టిఫికెట్ అవసరమని చెప్పడంతో అనేకసార్లు ఆ వైద్యుడిని సంప్రదించాడు. "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా పామర్రు ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్ మొవ్వ జెజెనగర్ ప్రాంతానికి వచ్చినప్పుడు తన ఆరోగ్య సమస్యను కుష్టు వ్యాధి బాధితుడు రామారావు వివరించాడు. ఎంఎల్ఎ కైలే రామారావుకు వచ్చిన వ్యాధిని పరిశీలించారు. సదరు బాధితునికి వెంటనే సర్టిఫికెట్ ఇవ్వాలని, పింఛను మంజూరు చేయాలని మొవ్వ పిహెచ్‌సి డాక్టర్‌కు సూచించారు. ఇది జరిగి ఎనిమిది నెలలవుతున్నా డాక్టర్ నుంచి సర్టిఫికెట్ అందలేదు. ఆ తర్వాత "జగనన్నకు చెబుదాం" కార్యక్రమంలో సమస్యను వివరించారు. అయినా బాధితునికి పింఛను మంజూరు కాలేదు. దీంతో సోమవారం కలెక్టరేట్లో జరిగిన 'స్పందన'లో తన ఆరోగ్య సమస్యను వివరిస్తూ రామారావు మరోసారి వినతిపత్రం అందజేశాడు. ఇలా క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు పరిష్కారం కాకపోవడంతో బాధితులు నిరాశకు గురవుతున్నారు.

రోడ్లు, వంతెనలకు రూ.73.25 కోట్లు మంజూరు

పోలాటితిప్ప గుండేరు కాల్వపై వంతెనకు రూ.8.60 కోట్లు. గారాలదిబ్బ నాదిమీరు కాల్వపై వంతెనకు రూ.2.30 కోట్లు. పెడన నియోజకవర్గంలో పెదతుమ్మిడి నుండి మణిమేశ్వరం బంటుమిల్లి కాల్వ వద్ద వంతెనకు రూ.3.80 కోట్లు. పెడన నుండి పర్ణశాల లజ్జబండ కాల్వ వద్ద వంతెనకు రూ.3.40 కోట్లు. అవనిగడ్డ నియోజకవర్గంలో కోడూరు మండలం ఉల్లిపాలెం నుండి సాలెంపాలెం లింగన్నకోడు కాల్వ వద్ద వంతెనకు రూ.3 కోట్లు మంజూరయ్యాయి.

రైతుల గురించి మాట్లాడే అర్హత టిడిపి నేతలకు లేదు : కడవకొల్లు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రైతుల గురించి మాట్లాడే అర్హత టిడిపి నేతలకు లేదని కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల రైతు విభాగం ఇంచార్జ్ కడపల నరసింహారావు విమర్శించారు. ఆదివారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయం ఎందుకు దండగ అన్న టిడిపి నేతలు నేడు రైతులపై కపట ప్రేమ చూపించడం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం లో శనివారం జరిగిన టిడిపి బస్సు యాత్రలో టిడిపి నేత దేవినేని ఉమామహేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను నరసింహారావు తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. వర్షాలు కురిసి రైతులకు సాగునీరు పుష్కలంగా ఉన్నాయని పంటలు సమద్ధిగా పండుతున్నాయని చెప్పారు. కృష్ణా నదిలో నీరు ఉంటే పట్టిసీమ నీరు రైతులకు రావడంలేదని టిడిపి రాగానే రైతులకు నీరు ఇస్తామని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. నీటిపారుదల శాఖ మాజీ మంత్రి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తవ్వించిన పోలవరం కాలవల్లో ఓటర్లతో నీరు తోడి వందల కోట్లు స్వాహా చేయడమే కాకుండా పట్టుసీమ కాంట్రాక్టర్కు అంచనా వేయనికి మించి బానిసలు చెల్లించిన అవినీతి చరిత్ర నీది కాదా అని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీలు టిడిపి నేతల హయాంలో కష్ణానదిని కొల్లగొట్టి అడ్డు వచ్చిన అధికారులను కొట్టిన సంగతి గుర్తు చేసుకోవాలన్నారు. టిడిపి హయాంలో వర్షాలు రాక సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే నీటి సంఘాలు ఏర్పాటు చేసి డ్రైన్లు కాలువలు అభివద్ధి చేయకుండా పనుల పేరుతో దోచుకున్నారని, అవనిగడ్డ



నియోజకవర్గానికి సాగునీరు వచ్చే ప్రధాన కాలువలో నాచుపట్టుకుపోతే అంటూ సహాయంతో ప్రోక్లం ద్వారా నాచు తొలగించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి చెందు తుందన్నారు. టిడిపి ప్రభుత్వంలో నీరు చెట్టు పేరుతో గ్రామస్థాయి నుంచి మట్టిబుసక ఇసుక దోచుకొని దాచుకున్న మీరు ఆరోపణలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. పదవి వ్యామోహంతో హత్యలకు పాల్పడిన వారు ఎవరు రాష్ట్ర ప్రజలకు తెలుసునని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని అధికారులు వేధించిన కొట్టిన ఘనత టిడిపి నేతలు దంటు నరసింహారావు విమర్శించారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అవసరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు ద్వారా వైద్యసేవలందించడం అభినందనీయమని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. గండిగుంట శ్రీఅనఘా దేవి దత్త దింగంబర క్షేత్రంలో పంతంజలి యోగ సమితి, సద్గురు శాంతి సుధ చారిటబుల్ ట్రస్టు యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, పిన్నమనేని సిద్దార్థా మెడికల్ కాలేజి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందుబాటులో లేని పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా గ్రామాల్లో వైద్య సేవలందించడం ప్రశంసనీయమన్నారు. ఈసందర్భంగా వందమందికి వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. టీడీపీ నాయకుడు గొట్టిపాటి రామక ష్ణప్రసాద్, డాక్టర్ వెంకట్, భవాని, దుర్గారావు, రఫీ, మెడికల్ కళాశాల వైద్య సిబ్బంది పాల్గొని సేవలందించారు.

చల్లపల్లి ఎంఇఒగా గోపాల్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల నూతన ఎంఈఓ-1గా గరికపాటి నాగభాస్కరగోపాల్ నియమితులయ్యారు. అవనిగడ్డ ప్రభుత్వ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తూ గోపాల్ చల్లపల్లి మండల విద్యాశాఖ అధికారి -1గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గోపాల్కు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కైతేపల్లి దాస్, ఉపాధ్యాయులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆక్వాజోన్లోని వాటికే అనుమతులు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఆక్వాజోన్ పరిధిలో గల భూములకు మాత్రమే ఆక్వా సాగుకు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్ లోని తన చాంబర్లో ఆక్వాజోనేషన్ రీసర్వే పురోగతిపై జిల్లా మత్స్యశాఖాధికారులతో మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆక్వాజోన్, నాన్ ఆక్వాజోన్ పరిధి భూముల్లో రైతులు ఆక్వా సాగు చేస్తున్నారని, గతంలో అనుమతులు పొంది ఆక్వాజోన్ పరిధిలో సాగుచేస్తూ లైసెన్స్ గడువు ముగిసిన వారు, అదేవిధంగా నాన్ ఆక్వాజోన్ పరిధిలో అనధికా రికంగా సాగుచేస్తున్న భూములను గుర్తించాలన్నారు. ఈ క్రమంలో లైసెన్సును పునరుద్ధరించదగిన వాటికి నిబంధనల మేరకు చేయాలని, ఆ ప్రాంతాలలో వున్న పరిస్థితులను బట్టి వ్యవసాయానికి పనికిరాని భూములను ఆక్వాజోన్ పరిధిలోనికి తీసుకురావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో అనధికారికంగా ఆక్వా సాగు చేస్తున్న చెరువులను గుర్తించడంతో పాటు తక్కువ మొత్తానికి లైసెన్స్ పొంది, ఎక్కువ విస్తీర్ణంలో అనధికారికంగా చెరువులు తవ్వి సాగు చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్ణీత సమయానికి ఆక్వాజోనేషన్ ప్రక్రియను పూర్తిచేసి, అనధికారికంగా సాగు చేస్తున్న వారి వివరాలను ఈ నెల 31 కల్లా రిపోర్టును సమర్పించాలని చెప్పారు. జిల్లా మత్స్యశాఖ జేడీ ఎన్.శ్రీనివాసరావు, వివిధ మండలాల ఎల్డీఓలు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



అవనిగడ్డలో నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ సబ్ కోర్టులో ప్రముఖ న్యాయవాది గురుపర్తి శ్రీనివాసరావు పై శనివారం చల్లపల్లి మండలం సాలిపేట కు చెందిన అనిల్ కుమార్ అనే యువకుడు దాడి చేసి తలపై గాయపరచినందుకు నిరసనగా సోమవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని మరోసారి ఇటువంటి సంఘటనకు చోటు లేకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేస్తూ విధులు బహిష్కరించారు. అనంతరం డి.ఎస్.పి కార్యాల యానికి వెళ్లి ఆయనకు వినతి పత్రం అందజేశారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సనక రఘురాం ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు అందే శ్రీ రామకష్ణ, మూర్తి పరుచూరి రాఘ వేంద్రరావు, బడే వెంకట శేషగిరిరావు, బార్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు రాయపూడి వేణుగోపాలరావు, ఇమ్మిడి శెట్టి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మొవ్వ :** న్యాయవాదిపై దాడిని నిరసిస్తూ మొవ్వ కోర్టులో లాయర్లు విధులు బహిష్కరించారు. నల్లబ్యాడ్జిలు ధరించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ న్యాయ వాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీనివాసరావు, కొడాలి మురళి, కొల్లూరు రామాంజనేయులు ,తుటారం ప్రసాద్, పోతుల శివ శ్రీనివాసరావు,చిన్నారావు తదితరులతో పాటు పలువురు ప్లీడరు గుమస్తాలు పాల్గొన్నారు.

రైతుబజార్లో బియ్యం అమ్మకం ప్రారంభం



ఉయ్యూరులో బియ్యం నాణ్యత పరిశీలిస్తున్న ఆర్డీవో విజయ కుమార్



గన్నవరంలో కందిపప్పు విక్రయిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -ఉయ్యూరు : బహిరంగ విపణిలో బియ్యం ధరల నియంత్రణకు ప్రభుత్వం రైతుబజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తుందని ఉయ్యూరు ఆర్డీవో ఎన్. విజయకుమార్ అన్నారు. స్థానిక రైతు బజార్లో జిల్లా పౌరసరఫరాల శాఖ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బియ్యం అమ్మకం ప్రత్యేక కౌంటర్ను సోమవారం ఆర్డీవో ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో బియ్యం, పప్పుధరలు పెరుగుతు న్న పరిస్థితుల్లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా బియ్యం, కందిపప్పు తక్కువ ధరకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. తహసిల్దార్ మస్తాన్, సివిల్ సప్లైస్ డిప్యూ టీ తహసిల్దార్ లావణ్య, ఆర్ఎస్ఐ శ్రీనివాసరావు, రైతుబజార్ అధికారి శ్రీనివాసరావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నే శ్రీనివాస్బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్లో సబ్సిడీపై కందిపప్పు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం రైతు బజార్లో ప్రభుత్వ ఆదేశములకు అనుగుణంగా కందిపప్పు కేజీ 125 రూపాయలకు సరఫరా చేస్తున్నారు. బయట మార్కెట్లో కందిపప్పు ధర కేజీ 160 నుంచి 200 వరకు విక్రయించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రైతు బజార్లో కౌంటర్ల ద్వారా సబ్సిడీ ధరకు కందిపప్పు సివిల్ సప్లై శాఖ ద్వారా సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గన్నవరం రైతు బజార్లో షాప్ నెంబర్ 65లో సబ్సిడీ కందిపప్పు విక్రయం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా టమాటాలు కూడా సబ్సిడీ ధరలకు సరఫరా చేస్తున్నామని ఎస్టేట్ అధికారులు తెలిపారు.



సేవా కార్యక్రమాల్లో రెడ్క్రాస్ సొసైటీ ముందంజ : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సమాజ సేవా కార్యక్రమాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎప్పుడు ముందంజలో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు పి రాజాబాబు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా విభాగం ఆధ్వర్యంలో స్పందనకు వచ్చే దివ్యాంగుల సేవ కోసం ఉచితంగా ఒక చక్రాల కుర్చీని జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనేక సమాజ సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. దివ్యాంగుల సహాయార్థం ప్రత్యేకంగా ఒక స్వచ్ఛంద కార్యకర్తను కూడా సొసైటీ నుండి ఏర్పాటు చేస్తామన్నారు. ఇంకా మరికొన్ని చక్రాల కుర్చీలను కూడా దివ్యాంగుల కోసం కలెక్టరేట్లో అందుబాటులో ఉంచుతామన్నారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా విభాగానికి అత్యధికంగా విరాళాలు సమకూర్చడంలో విశేషంగా కషిచేసిన డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జివి సూర్యనారాయణ, పూర్వపు ముడా వీసి శివ నారాయణ రెడ్డిని, గుడివాడ ఆర్డిఓ పద్మావతి, గూడూరు తహసిల్దార్ విజయ ప్రసాద్ లను జిల్లా కలెక్టర్ అభినందించారు. జ్ఞాపికలు, పూల మొక్కలు శాలువలతో వారిని ఘనంగా సత్కరించారు. డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డీవో ఐ కిషోర్, ఇండియన్ సొసైటీ జిల్లా చైర్మన్ తోట బాలాజీ, కార్యదర్శి భవిరి శంకరనాథ్, రాష్ట్ర నిర్వాహకులు కే రమేష్ పాల్గొన్నారు.

'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ సచివాలయం -1 పరిధిలోని చింతలమడ గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం జరిగింది. శాసనసభ్యులు రమేష్ బాబు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. గ్రామాల్లో అభివద్ధి కార్యక్రమాలు వేగవంతం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు, సచివాల కన్వీనర్ ఎడ్ల జగదీష్ ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్ , పిఎసిఎస్ చైర్. పర్సన్ నాని, కార్యదర్శి రమేష్ బాబు పాల్గొన్నారు.

సాగునీరందించడంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రైతులకు సాగు నీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గుడివాడ నియోజకవర్గం టిడిపి పార్టీ నాయకులు వెనిగండ్ల రాము విమర్శించారు. మండలంలోని చిత్రం కాలువ లో చూడు, పూడిక పేరుకుపోయి శివారు భూములకు సాగునీరు అందని ప్రాంతాలను సోమవారం అయిన పరిశీలించారు. ప్రజా ప్రతినిధులు అధికారుల నిర్లక్ష్యంతో అంగలూరు, చంద్రాల గ్రామాల్లో 300 ఎకరాలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయంపై స్పందించిన రాము ప్రోక్లైనర్ ఏర్పాటు చేసి కాలువలో పూడిక తొలగిస్తానని హామీ ఇచ్చారు. రైతులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

గన్నవరం విమానాశ్రయానికి లెనిన్ మృతదేహం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : ఈనెల మూడో తేదీన కెనడాలో మృతి చెందిన బందరు విద్యార్థి పోలుకొండ లెనిన్ నాగ కుమార్ పార్థివదేహం గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంది. అక్కడి నుండి అంబులెన్స్లో సోమవారం రాత్రి 12 గంటల సమయంలో స్వగ్రామమైన చింతగుంటపాలెంకు చేరుకుంటుందని మంగళవారం ఉదయం 8 గంటలకు అంతిమ సంస్కారాలు పూర్తి చేస్తారని బంధువులు తెలియజేశారు.



సమస్యలు పరిష్కరించపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం

ఆర్‌టిసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగ, కార్మిక సంఘం

ప్రజాశక్తి-విజయవాడ: ఎపిఎస్ఆర్‌టిసిలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల, కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధమవ్వాల్సి వస్తోందని ఆర్టీసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగ, కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్.నూర్‌అహ్మద్ హెచ్చరించారు. స్థానిక బిఆర్‌టిఎస్ రోడ్డులోని ఎన్‌పిఆర్ భవన్‌లో విస్తృతస్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి సంస్థ విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం వేతనాలు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా అమలు కావడం లేదని తెలిపారు. కాంట్రాక్టర్లు, అధికారులతో కుమ్మక్కై ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, కార్మికులకు వేతనాలు కూడా ప్రతి నెలా సక్రమంగా ఇవ్వట్లేదని అన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ వంటి వాటిలో కూడా అక్రమాలకు పాల్పడుతూ సరిగ్గా అమలు చేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం విజయవాడ నగర నూతన కమిటీ ఏర్పాటైంది. గౌరవ అధ్యక్షులుగా యం.బాబురావు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఐ.సంజు, బి.మాధవ, కోశాధికారిగా ఏ.జి.రాయుడు, సహాయ కార్యదర్శులుగా టి.శివకుమార్, ఎస్.చైతన్య, యం.విజయరాజు, వి.దేవేంద్ర, ఉపాధ్యక్షులుగా జి.విష్ణు, యం.శ్రీనివాస్, ఎస్.రాజేష్, ఎ.అనంతసాయి, కమిటీ సభ్యులుగా టి.గోపి, ఎ.రవీంద్ర, సిహెచ్.నరేంద్ర, ఎం.వి.డి ఆంజనేయులు, కె.ఎన్.వి.దుర్గారావు, పి.ప్రవీణ్, సిహెచ్.పవన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

డిసిపికి 79 ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ: స్పందన కార్యక్రమం ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం జరిగింది.



డిసిపి రూరల్ అజిత వేజెండ్ల స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 79 మంది ఫిర్యాదులు అందజేశారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలకు ఆదేశాలు జారీ చేశారు.

డ్రైన్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరంలో దీర్ఘకాలంగా నిలిచిపోయిన స్టామ్ వాటర్ (వర్షపు నీటి) డ్రైన్ల నిర్మాణ పనులను పున:ప్రారంభించి, సత్వరమే పూర్తి చేయడానికి నగరపాలక సంస్థ చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ ఎక్స్‌అఫిషియో మెంబర్, పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) కోరారు. ఈ మేరకు ఎంపి ... నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు రాసిన లేఖను టిడిపి కార్పొరేటర్లు కమిషనర్‌కు తన ఛాంబర్‌లో అందజేశారు. నగరంలో సుధీర్ఘకాలంగా స్టామ్ వాటర్ డ్రైనేజి స్కీమ్ ఆగిపోయిందని అన్నారు. దీని వల్ల ఏ చిన్నపాటి వర్షం వచ్చినా నగరం చిత్తడిగా తయారవుతుందని అన్నారు. ప్రజల అవస్థలు, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే నిధులు తెప్పించి, పనులు ప్రారంభించాలని టిడిపి కార్పొరేటర్లు కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, వీరమాచినేని లలిత, చెన్నుపాటి క్రాంతి శ్రీ, పొట్లూరి శివసాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అర్జీలను ప్రాథమిక దశలోనే పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

స్పందనలో నమోదయ్యే అర్జీలు పునరావృతం కాకుండా ప్రాథమిక దశలోనే పరిష్కారం చూపాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశంలో సోమవారం కలెక్టర్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, డిఆర్‌వో కె.మోహన్‌కుమార్ అర్జీదారుల నుండి 162 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన గ్రీవెన్స్ పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. అర్జీదారుల వినతులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా అర్జీలకు పరిష్కారం ఉండాలన్నారు. జిల్లాలో లివ్-ఇన్, డేటింగ్ యాప్‌ల సంస్కృతి వ్యాపిస్తుందనే పలు ఫిర్యాధులు అందుతున్నాయని దీనిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొండపల్లి బొమ్మలకు ఓటింగ్ వేద్దాం

కొండపల్లి బొమ్మలకు జాతీయ అవార్డు సాధించడం



కలెక్టరేట్లో అర్జీలను స్వీకరిస్తున్న అధికారులు

ద్వారా జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని కలెక్టర్ ఎస్ డిల్లీరావు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసే వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్ 2023 అవార్డుకు జిల్లా నుండి నామినేట్ అయిన కొండపల్లి బొమ్మలకు ఇ-ఓటింగ్ నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దీనిపై సోమవారం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ అధికారి కొండపల్లి బొమ్మలను కొనుగోలు చేయడం ద్వారా కళాకారులను ప్రోత్సహించాలన్నారు. ఈ కళారూపాలు భావితరాలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొండపల్లి, ఎ కొండూరు, జి కొండూరు అటవీ ప్రాంతాల్లో తెల్ల పొణికి కలప మొక్కల విస్తీర్ణాన్ని పెంచే విధంగా అటవీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇ-ఓటింగ్‌లో ప్రతిఒక్కరూ కొండపల్లి బొమ్మలకు ఓటు వేయాలన్నారు.

గిరిజనునలకు చెక్కుల పంపిణీ

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జక్కంపూడి వైయస్ఆర్ కాలనీలో నివసిస్తున్న 32 చెంచు గిరిజన కుటుంబాలకు చెందిన గృహాల్లో విద్యుద్దీకరణకు రూ.6.99 లక్షల చెక్కును కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లబ్దిదారులకు అందజేశారు. గతంలో కృష్ణలంక ప్రాంతంలో నివసిస్తూ ఉండే చెంచు గిరిజన కుటుంబాలకు పునరావాసం కల్పించేందుకు జక్కంపూడి వైయస్ఆర్ కాలనీలలో ప్రత్యేకంగా గృహాలను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అలాగే జి.కొండూరు మండలం కౌలూరు గ్రామానికి చెందిన ఏడు యానాది గిరిజన కుటుంబాలకు చెందిన లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.63 వేలు చొప్పున అందజేశారు.

ఆశ వర్కర్ల ధర్నాను జయప్రదం చేయండి : కమల



మాట్లాడుతున్న కమల

ప్రజాశక్తి-విజయవాడ: ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 18న మంగళవారం ధర్నా చౌక్‌లో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జిల్లాలోని ఆశ వర్కర్లు పాల్గొని విజయవంతం చేయాలని ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల కోరారు. విజయవాడ సింగనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ధర్నాను విఫలం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుటిలయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు పెట్టినా ధర్నా జరిగి తీరుతుందని పేర్కొన్నారు. అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ఆశ వర్కర్లు పలు మార్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరినా ప్రభుత్వం పెడచెవిన పెట్టి, పరిష్కరించడానికి చర్యలు తీసుకోలేదని అన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆందోళనకు దిగాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు విజయవాడ సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు దుర్గాలక్ష్మి, మాధవి, శోభ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మరో రెండు రోజులు రేషన్ పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ

జిల్లాలోని రేషన్ కార్డు దారులందరికీ జూలై నెల ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే నిత్యావసర సరుకులు రెండు రోజులు పొడిగించడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని రేషన్ కార్డు దారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. చౌక ధరల దుకాణ డీలర్లు మరియు ఎండియు ఆపరేటర్లు బుధవారం వరకు సరుకులు పంపిణీ చేసేలా ఆదేశించామని జెసి తెలిపారు.

ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీని పరిశీలిస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న అర్హులైన జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయిలీ అవకాశాలను పరిశీలిస్తామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. సోమవారం జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం రాయితీ కల్పించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందచేశారు. అనంతపురం,



నెల్లూరు జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తున్నారని ఎన్టీఆర్ జిల్లాలో కూడా అమలు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఈ అంశాన్ని పరిశీలిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘ అధ్యక్షులు ఎ.వి.వి.శ్రీనివాసరావు, కుమార్, సూర్యా శ్రీనివాస్, శ్రీనివాస మూర్తి, మోరే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా చెస్ పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరంకిలోని గ్రీన్ స్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి చెస్ పోటీలు ఉత్సాహభరితంగా ముగిశాయి. జిల్లా స్థాయి పోటీలతో పాటు జిల్లా జట్లు ఎంపికల కోసం ఈ పోటీలను నిర్వహించినట్లు కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.ఎస్.ఫణికుమార్ తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 48 మంది క్రీడాకారులు పాల్గొనగా, ఆరు రౌండ్ల పోటీలను నిర్వహించినట్లు తెలియచేశారు. వీరిలో నలుగురిని జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. కె.సందీప్ 6 పాయింట్లకు 5.5 పాయింట్లు సాధించి ప్రథమ స్థానం సాధించగా, వి.కిషన్, ఇ.లలిత్ కౌషిక్, బి.నాగచైతన్య ఐదు పాయింట్లు సాధించి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. ఈనలుగురు క్రీడాకారులు ఈ నెల 27 నుండి 30వ తేదీ వరకు విజయనగరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో గన్నవరం చెస్ మేనేజర్ కె.ఆనంద్, కృష్ణాజిల్లా చెస్ మేనేజర్ జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ ట్రెజరర్ అబ్దుల్ గఫార్ పాల్గొని విజేతలకు సర్టిఫికెట్లు, మెమొంటోలు అందచేశారని తెలిపారు.





విఎంసి స్పందనకు 20 వినతులు

ప్రజాశక్తి-విజయవాడ: అర్జీల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో మొత్తం 20 అర్జీలు స్వీకరించారు. జగనన్నకు చెబుదాం 1902, స్పందన, అవర్ విఎంసి పోర్టల్‌లను నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతిరోజూ పరిశీలించుకోవాలని, ఫిర్యాదులు పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహించాలని మేయర్, కమిషనర్ ఆదేశించారు. సచివాలయాల స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను సంబంధిత కార్యదర్శులు మాత్రమే పరిష్కరించాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్ కేర్ స్టూడియో ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కార్ కేర్ కంపెనీ టర్టిల్ వాక్స్ సంస్థ రెండు కొత్త బ్రాండెడ్ కార్ కేర్ స్టూడియోలను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి ప్రసన్న కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్ కేర్ స్టూడియోలు విజయవాడ, గుంటూరులలో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ రెండు స్టూడియోలు జె స్టూడియోతో భాగస్వామ్యం చేసుకున్నట్లు తెలిపారు. అత్యాధునిక టర్టిల్ వాక్స్ రిటైలింగ్ టెక్నాలజీలు, అత్యున్నత అర్హత కలిగిన, శిక్షణ పొందిన సేవా సిబ్బందితో సర్వీసులను అందిస్తుందన్నారు. కారు సంరక్షణకు సంబంధించి వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సేవలను తమ సంస్థ అందిస్తుందన్నారు. రానున్న కాలంలో మరిన్ని ప్రాంతాలలో ప్రారంభించే యోచనలో ఉన్నట్లు పేర్కొన్నారు.